ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

బుధవారం 3 సెప్టెంబరు 2025

వ్యవసాయ శాఖ 'పల్లెబాట'

- వానాకాలం పంటల క్రాప్ సర్వే
- నవంబరు 1లోగా వివరాల నమోదు పూర్తి
- గ్రామాల్లో రైతులు, పంటల వివరాల ప్రదర్శన
- ప్రతి రైతు సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం
- ఏఈవో యాప్‌తో పాటు డిజిటల్ యాప్‌లో నమోదు



క్రాప్ బుకింగ్ చేస్తున్న వ్యవసాయ అధికారులు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు మరోసారి పల్లె బాట పట్టారు. నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే ఆశలు పెంచి ముఖం చాటేశాయి. కాస్త ఆలస్యంగా పునాస సాగు మొదలైంది. అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులు ఖరీఫ్ పంటలు చేతికి వస్తాయనే ధీమాతో ఉన్నారు. ఖరీఫ్ వరి నాట్లు, ఇతర పంటల విత్తనాలు వేసుకోవడం పూర్తి కావడంతో వ్యవసాయ అధికారులు జిల్లాలో క్రాప్ బుకింగ్ సర్వే ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా నవంబరు 1వ తేదీలోగా సర్వే పూర్తిచేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైతులు సాగు చేసిన పంటల వివరాలను పూర్తిస్థాయిలో ఏఈవో యాప్‌తో పాటు డిజిటల్‌క్రాప్ సర్వే యాప్‌లో నమోదు చేస్తున్నారు. జిల్లాలో 260 గ్రామపంచాయతీలు ఉండగా, 115 గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్నారు.

ప్రతి క్లస్టర్లలో ప్రతి రైతును యూనిట్‌గా తీసుకొని వారి వివరాలను నమోదు చేస్తారు. అదేవిధంగా సాగుచేసిన పంటల ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేస్తారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. జిల్లాలో సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెల వరకు సర్వే చేస్తారు. నవంబరు 3వ తేదీన గ్రామపంచాయతీలో రైతుల పేర్లు వారు వేసిన పంటల వివరాలను ప్రదర్శిస్తారు. 8వ తేదిన రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, నవంబరు 11న అభ్యంతరాలను పరిశీలించి 13వ తేదీన తుది వివరాలను ప్రభుత్వానికి అందిస్తారు. క్రాప్ బుకింగ్ సర్వే ద్వారా పంటల దిగుబడి వచ్చే నాటికి రైతులు ఏ పంటలు వేసారనే కచ్చితంగా వివరాలు రావడంతో పాటు పంటల దిగుబడి సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు వంటి అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది. వానాకాలం సీజన్‌కు సంబంధించి ఖచ్చితమైన పంటల సాగు వివరాలు ప్రభుత్వానికి అందడం ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సంక్షేమ పథకాలను అందించడంలోనూ దోహద పడుతుందని భావిస్తున్నారు.

● జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో పంటల సాగు

వానాకాలం సీజన్‌కు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2,35,330 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారు. వరి 1,84,310 ఎకరాలు, మొక్కజొన్న 3,748 ఎకరాలు, పత్తి 46,485 ఎకరాలు, కందులు 660 ఎకరాలు, పెసర 30 ఎకరాలు, ఇతర పంటలు 137 ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో సాగుకు సంబంధించి మండలాల్లో గంభీరావుపేట మండలంలో 18,598 ఎకరాల్లో సాగు కాగా, ఇల్లంతకుంటలో 36,970 ఎకరాలు, ముస్తాబాద్‌లో 23,835 ఎకరాలు, సిరిసిల్ల 5,623ఎకరాలు, తంగళ్లపల్లి 21,086 ఎకరాలు, వీర్నపల్లి 8,300ఎకరాలు, ఎల్లారెడ్డిపేట 21,100ఎకరాలు, బోయినపల్లి 19,167ఎకరాలు, చందుర్తి 21,367ఎకరాలు, కోనరావుపేటలో 23,140 ఎకరాలు, రుద్రంగి 10,964, వేములవాడ 10,038 ఎకరాలు, వేములవాడ రూరల్ 15,142 ఎకరాల్లో సాగు చేశారు.

● జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి సాగు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానాకాలం సీజన్‌లో ప్రధాన పంటలుగా వరి, పత్తి సాగు వైపే మొగ్గు చూపారు. జిల్లాలో వరి 1.84 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో వరి సాగులో గంభీరావుపేటలో 18,500 ఎకరాల్లో నాట్లు వేసుకోగా,

- మిగతా 6లో

పల్లె ఓటర్ల లెక్క తేలింది..

- జిల్లాలో 260 గ్రామపంచాయతీలు.. 3,53,351 మంది ఓటర్లు

- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

పల్లె పోరుకు ప్రభుత్వం మళ్లీ సన్నాహాలు వేగంగా మొదలుపెట్టింది. ఈనెలలోనే ఎన్నికలు ఉంటాయని తేలడంతో జిల్లాలోని గ్రామపంచాయతీల్లో ఎన్నికల సందడి మొదలైంది. మంగళవారం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు కీలకమైన ఓటరు తుది జాబితాను వెల్లడిం చారు. జిల్లాలో 260 గ్రామపంచాయతీల్లో 3లక్షల 53వేల 351మంది ఓట ర్లు ఉన్నట్లు లెక్కతేల్చారు. ఇందులో పురుషులు 170772 మంది, మహిళ లు 182559 మంది, 20 మంది జెండర్ ఓట్లు ఉన్నాయి. ఓటర్లలో మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. పురుషులకంటే 11వేల787 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారు.

జిల్లాలో పురుషులు, మహిళల ఓట్లు..

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
బోయినపల్లి	14753	15752	30505
చందుర్తి	13445	14649	28094
ఇల్లంతకుంట	19644	20902	40546
గంభీరావుపేట	17811	18996	36807
కోనరావుపేట	17180	18045	35225
ముస్తాబాద్	18658	19842	38500
రుద్రంగి	6454	7208	13665
తంగళ్లపల్లి	19395	20683	40079
వీర్నపల్లి	5769	5958	11727
వేములవాడ	8953	9523	18492
వేములవాడరూరల్	9020	9805	18825
ఎల్లారెడ్డిపేట	19690	21196	40886
మొత్తం	**170772**	**182559**	**353351(జెండర్ 20)**

వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పల్లెల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడతున్నామని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్, వెంకటాపూర్ గ్రామాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఇంటింటా నిర్వహిస్తున్న జ్వర సర్వే తీరును పరిశీలించారు. పలు కాలనీల్లో పర్యటించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సిబ్బందికి సూచించారు. వెంట ప్రోగాం అధికారి ఎంజలీనా, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ఈవో రమాదేవి

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా వచ్చిన ఈవో రమాదేవి మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాజన్న ప్రసాదాన్ని, పూలమొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈవోకు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాభివృద్ధి పనులపై, భక్తులకు మెరుగైన సేవాలు అందించే వాటిపైన చర్చించినట్లు తెలిపారు.

ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేపట్టాలి

ఇల్లంతకుంట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని డీఆర్డీవో శేషాద్రి సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీఓ శశికళ, ఏపీఓ రామారావు, ఏఎమ్‌వీ అరుణ్ కుమార్, అంబుడ్స్‌మెన్ రాకేష్, క్యూసీ నవీన్‌కుమార్, ఏఈ రాజేష్, ఏపీవో చంద్రయ్య, ఈసీ అర్షద్‌పాషా, ఎస్‌ఆర్‌పీ దేవేందర్‌లతో పాటు టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జూలపల్లి మనోజ్‌కుమార్, బాలిక కన్వీనర్ సంజన, సాయిభరత్, శివ, తిరుపతి, జలంధర్, అరుణ్, విష్ణు, యశ్వంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని కల్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్లో వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన విద్యార్థుల స్వాగతోత్సవంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. విద్యార్థులలో సైబర నేరాలపై చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రతి విద్యాసంస్థలో సైబర్ వారియర్‌ల చేత అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ సీఐ కె. కృష్ణ, సైబర్ సెల్ ఆర్‌ఎస్‌ఐ జునైద్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్‌లు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు

- మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి



కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేస్తున్న మ్యాకల రవి తదితరులు

వేములవాడ టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారుగా 30లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ అర్బన్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం కేసీఆర్ చిత్రపటంతో మిడ్‌మానేరు బ్యాక్ వరకు ర్యాలీ నిర్వహించి మధ్యమానేరు నీటితో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాకల రవి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంత రైతులు సాగునీరు లేక ఆత్మహత్యలు చేసుకుంటే ఎందుకు ప్రాజెక్టు కట్టలేదని నిలదీశారు. స్వరాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల బాధలను చూడలేక కాళేశ్వరం ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లి లక్షల ఎకరాలకు సాగునీరందించి రైతుల గుండెల్లో నిలిచారన్నారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికే నష్టమని, రైతులు కేసీఆర్ పక్షాన ఉన్నారని, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. ప్రాజెక్టులో లోపాలు ఉంటే సరిచేయాల్సింది పోయి రాజకీయ లబ్ది కోసం దానిని వాడుకోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సెస్‌డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, పావనిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఆర్సీరావు, గుండెకార్ల నరేష్, రెడ్డవేని పర్శరాములు, భూమల్ల లక్ష్మణ్, సందీప్ రెడ్డి, మారవేని మల్లేశం, రాసూరి రాజేశం, పెరుగు ఎల్లయ్య, జింక శ్రీధర్, తీగల పర్శరాములు, నాగుల రాము, పెరుగు పర్శరాములు, పోచంపల్లి కనుకరాజు, మారవేని మహేష్, రాయబోసు, బండారి శ్రీనివాస్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు. ఇదీలా ఉండగా వేములవాడ పట్టణంలో నిమ్మశెట్టి విజయ్, గొస్కుల రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, మారం కుమార్, చందు, వాసాల శ్రీనివాస్, శంకర్, మహేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్



వెంకటాపూర్ పాఠశాలలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్



నర్మాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచించారు. పోతిరెడ్డిపల్లిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు పలువురు గ్రామసులు మోరీలు లేక దోమలు, ఈగల వల్ల జ్వరాలు వస్తున్నాయని విన్నవించారు. మురుగు నీటి కాల్వలను నిర్మించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును నడిపించేలా చూడాలని ఆర్టీసీ డీఎంను ఆదేశించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

● గంభీరావుపేట : విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. మండలంలోని నర్మాలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంట గదిని తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. అనంతరం పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

గంభీరావుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. పశువులను, మూగజీవాలను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకవెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో భారీవర్షాలు,వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్‌లైన్‌లను కలెక్టర్ పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి వరదలకు పాడైంది. వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తిచేసి, నీటి విద్యుత్ లైన్‌లను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు పశువుల కాపరులు నీటి ప్రవాహం ఉండే ప్రదేశాలకు జీవాలను తీసుకెళ్లవద్దని ఆయన సూచించారు.



దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వినాయక మండపాల్లో కుంకుమ పూజలు



సిరిసిల్ల సర్దాపూర్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేటలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



వేములవాడలో గణపతి హోమానికి హాజరైన ప్రతాప రామకృష్ణ

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం కుంకుమర్చానలతోపాటు వినాయకులకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదానాలు చేపటారు. కాంగ్రెస్ పట్టణ ప్రధానకార్యదర్శి గంభీరావుపేట ప్రశాంత్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్‌లు ఎరవెళ్లి వెంకటరమణారావు, బండారి శ్యాం, మాజీ కౌన్సిలర్‌లు లింగంపల్లి సత్యనారాయణ, పోచవేణి సత్యఎల్లయ్య, బోల్గం నాగరాజుగౌడ్, చెన్నమనేని కీర్తి కమలాకర్‌రావు, కల్లూరి లత మధు తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. పట్టణంలోని పాత ఆంధ్రబ్యాంకు సమీపంలోని గణేష్ మండపం వద్ద గణపతి హోమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకుడు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. భగవంతరావు నగర్‌లో వైవైఎస్ బీజీఆర్ కింగ్స్ యూత్, గొల్లపల్లి విజన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

● రుద్రంగి : మండలకేంద్రంలోని పలు గణేష్ మండపాల వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. సర్వజన గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, పల్లి గంగాధర్, ఇప్ప మహేష్, మడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, పిలమారపు ప్రవీణ్, కాసోజి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లోని మహిళలు కుంకుమ పూజలు జరిపారు. ఏఎంసీ చైర్‌పర్సన్లు సబేరాబేగం, రాములునాయక్, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్లు కృష్ణహరి, మల్లేశం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.



రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యువకులు

● ఇల్లంతకుంట : మండలంలోని పలు గ్రామాలలోని వినాయక మండపాలలో మంగళవారం మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. ఇల్లంతకుంటలోని వివేకానంద కాలనీ, హనుమాన్‌నగర్, కురుమవాడ తదితర ప్రాంతాలలో మహిళలు పూజలలో పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : తంగళ్లపల్లిలోని ఒల్డ్ అడ్డా ఫ్రెండ్స్ వినాయక మండపం వద్ద ఎస్ఐ ఉపేంద్ర చారితో పాటు బీఆర్ఎస్ నాయకులు బొల్లి రాం మోహన్, కోడి అంతయ్య, ఎగుమామిడి వెంకటరమణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి తదితరులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఎస్ఐతో పాటు హాజరైన వారిని మండల కుర్మ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ శాలువ కప్పి లడ్డు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

● కోనరావుపేట : ధర్మారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36రకాల నేవేద్యాలు సమర్పించారు. పలు గ్రామాల్లో వినాయకుని మండపాల్లో కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చోరీ కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి పాల్పడ్డ ఒకరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఫస్ట్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్‌కార్ మంగళవారం తీర్పునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో 2020 సంవత్సరంలో బక్కశెట్టి కొమురయ్య అనే వ్యక్తి చోరీకి పాల్పడి నగదుతో పాటు విలువైన వస్తువులు అపహరించుకు వెళ్లాడు. పోలీసుల విచారణలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొమురయ్య దొంగతనానికి పాల్పడ్డట్లు గుర్తించి రిమాండ్‌కు తరలించారు. కోర్టు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్‌రావు సాక్ష్యులను ప్రవేశపెట్టగా అదనపు పీపీ రాజేష్ కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి కొమురయ్యకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

నీటి కోసం మహిళల నిరసన

శంకరపట్నం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గృహ అవసరాలకు నీరు రావడం లేదని మొలంగూర్ గ్రామంలో ఓ కాలనీకి చెందిన మహిళలు మంగళవారం రాత్రి రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. నీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్నామని సంబంధిత అధికారికి చెప్పిన ఫలితం లేకపోవడంతో రోడ్డుపైన నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు.

సాగులో డ్రోన్లు

ఆధునికతను అందిపుచ్చుకుంటున్న రైతులు
ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తే మరింత మేలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నూతన సాంకేతికతలను రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రీకరణవైపు అడుగులు వేస్తున్నారు. కూలీల కొరతను అధిగమించడంతో పాటు పంట దిగుబడి పెరిగి పెట్టుబడి ఖర్చులు తగ్గించే క్రమంలో రైతులకు డ్రోన్లు ఒక వరంలా మారాయి. ఒక రైతు చేతి పంపుతో ఒకరోజులో సుమారుగా 5 ఎకరాల వరకు పిచికారీ చేస్తే నేడు డ్రోన్ల రాకతో ఖర్చు తగ్గడంతో పాటు ఒకరోజులో గరిష్ఠంగా 30 ఎకరాల వరకు మందు పిచికారీ చేస్తున్నారు. చేతి పంపుతో పిచికారీ చేయడానికి ఒక లీటర్ మందు ద్రావణం సుమారుగా 7 నుంచి 8 పంపుల నీటిలో అంటే 150 నుంచి 160 లీటర్ల నీటిలో కలుపుతారు. దీనివల్ల ద్రావణం పలుచగా అవడం వల్ల మందు ప్రభావం కొంత మేర తక్కువగా ఉంటుంది. అదే డ్రోన్ ద్వారా మందు పిచికారీ చేయడం కోసం ఒక లీటర్ మందు ద్రావణం ఒక డ్రోన్ ట్యాంక్‌లో అంటే సుమరుగా 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తారు. దీనివల్ల ద్రావణం చిక్కగా ఉండి మొక్కల ఆకుల భాగంలో పడటం వల్ల ఎక్కువ ప్రభావం చూపుతుందని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుత సమయంలో కొంత మేర యూరియా కొరత ఉన్నందున యూరియా వాడకాన్ని తగ్గించడానికి నానో యూరియా వాడకాన్ని వ్యవసాయశాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారు. డ్రోన్లతో నానో పిచికారీ చేస్తే ఎక్కువ ప్రభావం చూపుతుందని తెలుపుతున్నారు. ఇప్పుడిప్పుడే వ్యవసాయంలో డ్రోన్లు వాడుతుండటంతో వాటి ధరలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. ఇందుకు అనుగుణంగా డ్రోన్ల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రైవేట్ కంపెనీలు రాయితీ పైన, బ్యాంక్ లోన్ ఇప్పిచడం చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.



డ్రోన్‌ను సిద్ధం చేస్తున్న రైతు



డ్రోన్ల వాడకంపై అవగాహన :రాజ్‌కుమార్, వ్యవసాయ అధికారి, ఇబ్రహీంపట్నం



డ్రోన్ల ద్వారా నానో యూరియాతో పాటు పురుగు మందులు కూడా కలిపి పిచికారి చేయడం వల్ల పెట్టుబడి తగ్గుతుంది. అలాగే మందు ప్రభావం మొక్కలపైన ఎక్కువగా పడి అధిక దిగుబడులు సాధించ వచ్చు. మండలంలోని గ్రామాల్లో డ్రోన్ల వాడకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని మందలించిన తల్లి

- విద్యార్థి ఆత్మహత్య



విష్ణువర్ధన్(ఫైల్)

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన కుమారుడిని తల్లి మందలించడంతో ఉరి వేసుకొని విష్ణువర్ధన్ (15) అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని లింగంపేటలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. లింగంపేటకు చెందిన మామిడిపెల్లి రాజమురళి-సరిత దంపతుల కుమారుడైన విష్ణువర్ధన్ జగిత్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. విష్ణువర్ధన్ పాఠశాలకు సరిగ్గా వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటూ సెల్ ఫోన్‌లో ఆన్‌లైన్స్ గేమ్స్‌కు బానిసయ్యాడు. గమనించిన తల్లి సరిత తన కుమారుడిని సోమవారం సాయంత్రం తీవ్రంగా మందలించింది. మనస్థాపం చెందిన విష్ణువర్ధన్ తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా మూడేళ్ల వయసులో తన ఇంటి వద్ద గోడ కూలిన ప్రమాదంలో బయటపడి బతికిన విష్ణువర్ధన్‌ను కుటుంబ సభ్యులు అల్లారు ముద్దుగా పెంచారు. తండ్రి రాజమురళి ఉపాధి కోసం దుబాయ్ వెళ్లగా కొడుకు మృతితో స్వగ్రామానికి వచ్చి రోధించిన తీరు స్థానికులను కలచివేసింది. తల్లి సరిత మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల టౌన్ ఎస్‌ఐ కుమారస్వామి పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

- చికిత్స పొందుతూ మృతి



చంద్రశేఖర్ (ఫైల్)

ధర్మారం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తాగుడుకు బానిసైన ఓ వ్యక్తికి అప్పుల బాధతో పాటు అనారోగ్యం తోడవగా పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కమ్మరిఖాన్‌పేటకు చెందిన పుప్పాల చంద్రశేఖర్ (28) తాగుడుకు బానిసై అప్పులపాలయ్యాడు. దీనికి తోడు నెలరోజుల క్రితం పచ్చకామెర్లు కావడంతో చికిత్స చేయించినా నయం కాలేదు. అనారోగ్యంతో పాటు అప్పులు తోడవడంతో మనస్తాపం చెందిన చంద్రశేఖర్ గత నెల 27న పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ చంద్రశేఖర్ మంగళవారం మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ద్విచక్ర వాహనం పైనుంచి పడి మహిళ మృతి

బీర్‌పూర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం పై నుంచి పడి చాకటి అన్నపూర్ణ (37) అనే మహిళ మంగళవారం మృతిచెందింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం బీర్‌పూర్ మండలం మంగేళ(గోడుగూడెం)గ్రామానికి చెందిన చాకటి అన్నపూర్ణ చిన్న కొడుకు మెట్‌పల్లి గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. బాబుకు జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని మంగళవారం ఉదయం అన్నపూర్ణకు దూరపు బంధువైన జాన్సన్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. రంగసాగర్ గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడి అన్నపూర్ణ మృతి చెందింది. మృతురాలి భర్త చాకటి చిత్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టాయ్ మనీని చూపించి మోసం

- నలుగురి అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న టాయ్ మనీ

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లలు ఆడుకునే టాయ్ మనీ(కార్డున్ పేపర్స్)ని అసలు నోట్ల మధ్య పెట్టి మోసాలకు పాల్పడుతున్న నలుగురిని అరెస్టు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన పలాజీ శ్రీనివాస్(32), ఉప్పు రమేశ్(38), జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన కొండు నరేశ్, సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన గుడిసెల సంతోష్(31)లను అరెస్ట్ చేశామని సిరిసిల్ల టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు. జగిత్యాల ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, రమేశ్, నరేశ్, సిరిసిల్ల ప్రాంతానికి చెందిన సంతోష్ అనే నలుగురు వ్యక్తులు కలిసి హైదరాబాద్‌లోని గుర్తుతెలియని వ్యక్తి వద్ద చిన్న పిల్లలు ఆడుకునే టాయ్ మనీని తీసుకొచ్చారు. ఒరిజి నల్ నోట్ల మధ్య పెట్టి షాపింగ్ చేసిన సమయాల్లో బిల్ కడుతూ మోసం చేయాలనే ఉద్దేశంతో సిరిసిల్లకు వచ్చారు. ఈ క్రమంలో సిరిసిల్ల పట్టణంలోని గాంధీచౌక్ వద్ద నలుగురు వ్యక్తులు తిరుగుతుండగా సమాచారం రావడంతో వెంటనే వెళ్లి అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు. వీరి వద్ద 14కట్టల 500 టాయ్‌నోట్స్, రూ. 21వేల నగదు, ఒక కారు, ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశామని సీఐ వివరించారు.

జాతీయ రహదారి భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్ జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను గ్రామాలు, సర్వే నంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ ధర, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సహకరించేలా చూడాలన్నారు. సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, భారతీ జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్టు సంచాలకులు నాగరాజు, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్‌బాబు, రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్-జమ్మికుంట రైల్వేస్టేషన్ల మధ్య ఓ వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మంగళవారం మృత్యువాత పడ్డాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన సంగెం నరేష్ (33) సుతారి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బిజిగిరిషరీఫ్ దర్గాకు దర్శనం కోసం వచ్చాడు. తిరిగి గుర్తుతెలియని రైల్లో వెళ్తుండగా జమ్మికుంట-బిజిగిరి షరీఫ్ రైల్వేస్టేషన్ల మధ్య రైల్లో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపాక గ్రామంలోని మానేరు వాగు నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నల్పాల సమ్మయ్య, నల్పాల అశోక్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

గర్భంలో శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన



ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబసభ్యులు

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓ గర్భిణి ప్రసవం కోసం రాగా గర్భంలో శిశువు మృతి చెందడంతో ఆసుపత్రి ఆవరణలో బంధువులు ఆందోళనకు దిగారు. గోదావరిఖని ద్వారకానగర్‌కు చెందిన దుబ్బ రాజ్యలక్ష్మికి సోమవారం సాయంత్రం పురిటి నొప్పులు రావడంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చిం ది. వైద్యులు పరీక్షలు చేసి అడ్మిట్ చేసుకు న్నారు. మంగళవారం ఉదయం స్కానింగ్ నిర్వహించగా శిశువు కదలికలు బాగానే ఉన్నాయని కుటుంబ సభ్యులకు తెలిపారు. సాధారణ ప్రసవం కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పిన వైద్యులు సాయంత్రం శిశువు కదలడం లేదని, మృతి చెందాడని రాజ్యలక్ష్మి భర్త వంశీకి తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందిందని ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. గర్భంలో మృతి చెందిన శిశువును తీయడానికి వైద్యులు పట్టించుకోలేదని, మూడు రోజులు అయినా కూడా శిశువును బయటకు తీయవచ్చని సమాధానం చెప్పడంతో వైద్యులపై బంధువులు మండిపడ్డారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి చెందిందని బంధువులు ఆరోపించారు. గైనకాలజిస్ట్ వైద్యులు అందుబాటులో లేక పోవడం, హెచ్‌ఓడీ కూడా సరిగా ఆసుపత్రికి రాకపోవడం, సాధారణ ప్రసవాల కోసం ప్రయత్నిస్తుండడంతో శిశువులు గర్భంలోనే మృతి చెందుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా సెక్షన్లు చేయడం లేదని ఆరోపిస్తున్నారు.

ఆకస్మికంగా కదలికలు ఆగిపోయాయి..

డాక్టర్ స్రవంతి, గైనకాలజిస్ట్

రాజ్యలక్ష్మి గర్భంలో శిశువు కదలికలు మధ్యాహ్నం ఆకస్మికంగా ఆగిపోయాయి. గర్భంలోని శిశువును తీయడానికి ప్రయత్నాలు చేశాము. జరిగిన సంఘటనపై వివరాలు చెప్పడానికి ఆమె నిరాకరించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రజిని



రజినికి నియామకపత్రం అందిస్తున్న ఆర్ కృష్ణయ్య

జగిత్యాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన విద్యావేత్త దాసరి రజిని నియమితులయ్యారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి అందజేశారు. ఈ సందర్భంగా రజినీ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ బీసీ మహిళా సంక్షేమంతో పాటు సంఘం పటిష్ఠత కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రజినీ నియామకంపై భారత్ సురక్షాసమితి బాధ్యులు ఏసీఎస్ రాజు, కాశీనాథం, అరవలక్ష్మీ సంఘ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత



బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేస్తున్న ఎస్సై ప్రశాంత్‌రెడ్డి

కోనరావుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం అందజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాకు చెందిన భూక్య శ్రీకాంత్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి బాధితుడికి మొబైల్ అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలుచేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, శాతవాహన యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని, కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆసంపల్లి వినయ్‌సాగర్, జిల్లా సహాయకార్యదర్శి దుర్గం బోగేష్, గట్టు ఆకాశ్, రాకేష్, సందేశ్, మానస, మధు, సాయి, ఆదిత్య, వంశీ, రామ్‌చరణ్, ఉదయ్‌కిరణ్, రాకేష్, రఘు, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో కన్వీనర్ చందు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు విడుదల చేయాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రిషి, అనిల్, సురేష్ తదితరులు ఉన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

జమ్మికుంట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్, బాసిర సంపత్‌రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, ముద్దమల్ల కుమార్, రాజకుమారి, క్రాంతి, రాజు, కిరణ్, ఐలయ్య, తిరుపతయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బతుకుదెరువు కోసం వెళ్లి బెట్టింగ్ దందా

- ముఠా ఆటకట్టు - ఎనిమిది మంది అరెస్ట్ - రూ. 29.81 లక్షలు స్వాధీనం



పోలీసులు అరెస్టు చేసిన బెట్టింగ్ ముఠా సభ్యులు, స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, ఏటీఎం కార్డులు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బతుకుదెరువు కోసం నగరానికి వెళ్లి ఆన్‌లైన్‌లో బెట్టింగ్ దందా నిర్వహిస్తున్న ముఠా ఆటకట్టించిన సిటీ సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎనిమది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 29.81 లక్షల రూపాయలు, 18 సెల్‌ఫోన్‌లు, 13 ఏటీఎం కార్డులు, మూడు పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన రాజేష్, అస్లాం, జగిత్యాలకు చెందిన వినయ్ కుమార్, సాయివర్ధన్‌గౌడ్, కోల రామ్, వేల్పుల ఆకాశ్, ప్రణయ్, పెద్దపల్లికి చెందిన రాహుల్, జశ్వంత్‌తేజ, జోడ వేణుగోపాల్ బతుకుదెరువు కోసం నగరానికి వెళ్లారు. కొద్దిరోజులు పనులు చేసి జీవించారు. చేస్తున్న పనుల ద్వారా వస్తున్న ఆదాయం సరిపోకపోవడంతో ముఠాగా ఏర్పడ్డారు. సులభంగా డబ్బు సంపాదించాలని పథకం వేశారు. ఖేలోస్టార్, ఖేలో-24, ఖేలో ఎక్సైజ్, ఖేలో స్పోర్ట్స్, విన్ మ్యాచ్ వంటి ఖేలో గేమ్స్ యాప్‌లలో రిజిస్టర్ చేసుకుని బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఎస్‌ఆర్‌నగర్ పరిధిలోని నాగార్జున సర్కిల్ సమీపంలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందగా దాడి చేశారు. బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలో ఎనిమిది మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు రాజేష్, అస్లాం పరారీలో ఉన్నారు. ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ తెలిపారు.

ధర్మపురి వద్ద కొనసాగుతున్న గోదావరి వరద



ధర్మపురి వద్ద శ్రాద్ధ మండపం వరకు చేరిన గోదావరి నీరు

ధర్మపురి, సెప్టెంబరు 2 (ఆంధ్ర జ్యోతి): ధర్మపురి వద్ద గోదావరి నది నీటి ప్రవాహం మంగళవారం కొనసాగింది. గోదావరి ఎగువ మహారాష్ట్ర, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి వాగుల ద్వారా ప్రవహిస్తున్న నీరు నదిలో చేరుతుంది. దీనికి తోడుగా ఎస్సారెస్పీ నుంచి 1,25,000 క్యూసెక్కులు, తెల్లవారు జామున కడెం ప్రాజెక్టు నుంచి 1,14,091 క్యూసెక్కుల నీరు దిగువ గోదావరి నదిలోకి విడుదల చేశారు. దీంతో గోదావరి నీటి ప్రవాహం వేగంగా కొనసాగింది. ప్రస్తుతం సంతోషీమాత దేవాలయం, శ్రాద్ధ మండపం, నదీ స్నానఘట్టాలు ఆనుకుని నీరు ప్రవహిస్తోంది. ధర్మపురి మండలంలోని ఆరెపల్లి, దొంతాపూర్, జైనా, రాజారం, దమ్మన్నపేట, తిమ్మాపూర్, రాయపట్నం నదీ తీరాన గల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ధర్మపురి వద్ద సంతోషీమాత, మంగళిగడ్డ, సోమవిహార్, మహాలక్ష్మి, రాయపట్నం వద్ద స్నానఘట్టాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. స్నానం చేసే భక్తులను గోదావరి నదీ లోతు ప్రదేశంలోనికి అనుమతించడంలేదు. భక్తులు లోతు ప్రదేశాలకు వెళ్లి స్నానాలు చేయవద్దని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ సూచించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకార్మికులకు లోతు ప్రదేశాలకు వెళ్లవద్దని మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్‌ఐలు ఉదయ్‌కుమార్, రవికుమార్, తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్ హెచ్చరికలు జారీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బండి సంజయ్ కృషి

శంకరపట్నం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని బీజేపీ మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని మొలంగూర్, కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 34మంది విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు.

ప్రభుత్వ హాస్టళ్ల తనిఖీ

జమ్మికుంట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రభుత్వ హాస్టళ్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన వెంట మేనేజర్ రాజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

6న ఉద్యోగుల క్రీడల ఎంపిక పోటీలు

- 9, 10 తేదీల్లో రాష్ట్ర జట్ల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల కరీంనగర్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 6న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి పోటీలను నిర్వహించనున్నామని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఐడెంటిటీ కార్డు, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని సూచించారు. ప్రతిభ చాటే క్రీడాకారులు ఈ నెల 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

● నిర్వహించే క్రీడల వివరాలు

క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాంశాల్లో పురుషలకు మాత్రమే ఎంపిక పోటీలు ఉంటాయి. పరుషులు, మహిళలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్ హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, హ్యాండ్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా, ఖో-ఖో క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు.

పంచాయతీ కార్యదర్శి తీరుపై ఎంపీవోకు ఫిర్యాదు

శంకరపట్నం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం మొలంగూర్ పంచాయతీ కార్యదర్శి తీరుపై తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్ మండల పంచాయతీ అధికారికి మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి పనుల కోసం వెళ్లిన ప్రజలకు పనులు చేయకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని, వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. అతనిపై విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.


స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

మల్యాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది భక్తులు అంజన్న దర్శించుకొని అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం బేతాళుడిని కూడా దర్శించుకున్నారు. స్వామి వారికి అర్చకులు, అభిషేక పూజలు జరిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

తపాలా శాఖ ద్వారా చేయూత పింఛన్లు

పంపిణీకి ఫేస్ రికగ్నేషన్ సాఫ్ట్‌వేర్

8 మండలాల్లో శ్రీకారం



భగత్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ తపాలా శాఖ ద్వారా గ్రామాల్లో చేయూత పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కరీంనగర్ తపాలా డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల్లోని 44 గ్రామపంచాయతీల్లో మొదటి విడతగా పోస్టల్ ద్వారా చేయూత పింఛన్లు అందించేందుకు సిబ్బందిని సిద్ధం చేశారు.

ఇందులో భాగంగా ఆయా పంచాయతీల్లోని 33 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కలెక్టర్ పమేలా సత్పతి కార్యాలయంలో ఆండ్రాయిడ్ మొబైల్స్ అందజేశారు. ఫేస్ రికగ్నేషన్ ద్వారా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

బోగస్ ఏరివేసేందుకు చర్యలు

చేయూత పింఛన్ల పంపిణీలో బోగస్ ఏరి వేసేందుకు ఫేస్ రికగ్నేషన్ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు 4,016 రూపాయలు, వృద్ధులకు 2,016 రూపాయల చొప్పున ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. ఫేస్ రికగ్నేషన్ ప్రక్రియతో బోగస్ ఏరివేతతో పాటు, ఫింగర్ ప్రింట్ పడని వృద్ధుల ఇబ్బందులను తొలగించేందుకు సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.




తప్పనున్న తిప్పలు

రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్‌తో తపాలా శాఖ ద్వారా పింఛన్లు పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారులకు తిప్పలు తప్పనున్నాయి. గతంలో ఫింగర్ ప్రింట్, బ్యాంకుల ద్వారా పింఛన్లు తీసుకునే వెసులుబాటు ఉండేంది. ప్రస్తుతం తపాలా శాఖ ద్వారా గ్రామాల్లోనే తమకు మంజూరైన పింఛన్లను అందించనుండడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద

జగిత్యాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి మంగళవారం వరద నీరు రావడం కొనసాగింది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,50,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా 29 గేట్లు పైకి ఎత్తి 1,25,000 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి వదులుతున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 76.894 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వరద గేట్లు పైకి ఎత్తడం, కాకతీయ కాలువ, మిషన్ భగీరథ, వరద కాలువ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 1,51,897 క్యూ సెక్కుల నీటిని వదులుతున్నారు. ఇందులో వరద కాలువకు 18,000 క్యూసెక్కులు, కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 666 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది.


దిగువకు ఉరకలేస్తున్న శ్రీరాంసాగర్ నీరు

ఎల్లంపల్లికి పోటెత్తుతున్న వరద..

అంతర్గాం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి 1.25లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి 28977, వాగులు, వంకల నుండి 1.83 లక్షల క్యూసెక్కుల మొత్తం 3.37 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. శనివారం ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారులు 37గేట్లు ఎత్తి 3.83లక్షల క్యూసెక్కుల నీటిని దిగువన గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.

మిడ్ మానేరుకు కొనసాగుతున్న ఇన్ ఫ్లో..

బోయినపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాజరాజేశ్వర జలాశయానికి(మిడ్ మానేరు) ప్రాజెక్టు ఇన్‌ఫ్లో కొసాగుతోంది. ప్రాజెక్టుకు మంగళవారం 17210 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, ఇందులో ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 14000 క్యూసెక్కులు మానేరు, ములవాగు ద్వారా 3210 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. కాగా మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి దిగువ ఉన్న ఎల్ఎండీ ప్రాజెక్టుకు మూడు గేట్ల ద్వారా 7500 ప్యాకేజి 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 9600 తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 317.52 ఉంది. నీటి నిలువ సామర్థ్యం 27.888 టీఎంసీలకు 26.324 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది.

అన్నపూర్ణ రిజర్వాయర్‌కు కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామసమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నాలుగు పంపుల ద్వారా నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో ప్రసుత్తం 2.09 టీఎంసీల నీరు ఉంది. మధ్య మానేరు ద్వారా 12800 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయకసాగర్‌కు 6600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



ఆర్ఎఫ్‌సీఎల్‌లో కొనసాగుతున్న మరమ్మతులు

- ఈనెల 10వ తేదీ తరువాతే ఉత్పత్తి దశలోకి
- మరమ్మతులకు హైదరాబాద్‌కు యంత్ర సామగ్రి
- ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనుల్లో ఎల్అండ్‌టీ సిబ్బంది
- ఫ్యాక్టరీకి ఇన్సూరెన్స్.. రైతులకు తీరని కష్టాలు

కోల్‌సిటీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎఫ్‌సీఎల్‌లో యంత్రాల మరమ్మతు కొనసాగుతోంది. అమ్మోనియా పైప్‌లైన్‌లో లీకేజీతో ఉత్పత్తి నిలిచిపోగా యూరియా దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పరిశ్రమలో ఇప్పటి వరకు 150కోట్ల వరకు ఉత్పత్తి నష్టం ఏర్పడింది. ఆగస్టులో పరిశ్రమ నుంచి తెలంగాణకు 65వేల టన్నులు అందించాల్సి ఉండగా యంత్రాల మరమ్మతుతో ఇతర రాష్ట్రాల నుంచి యూరియా తెప్పించుకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి పునరుద్ధరణకు మరో వారం గడువు పట్టే అవకాశం ఉంది. ఈనెల 10వ తేదీ తరువాతే ఉత్పత్తి దశలోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మేలో వార్షిక మరమ్మతుల తరువాత రెండు సార్లు అమ్మోనియా పైప్‌లైన్ లీకేజీతో ప్లాంట్ షట్‌డౌన్ అయ్యింది. మే 8 నుంచి జూన్ 15వరకు వార్షిక మరమ్మతులు జరిగాయి. ప్లాంట్‌ను జూన్ 16న ఉత్పత్తి దశలో పెట్టగా మళ్లీ నెల రోజులకే అమ్మోనియా పైప్‌లైన్ లీకేజీతో షట్‌డౌన్ అయ్యింది. జూలై 16 నుంచి ఆగస్టు 4వరకు ఉత్పత్తి నిలిచిపోయింది. మళ్లీ ఆగస్టు 5 నుంచి ఉత్పత్తి ప్రారంభమై పది రోజులు కూడా పరిశ్రమ నడవకుండానే 14న మళ్లీ పైప్‌లైన్ లీకై షట్‌డౌన్ అయ్యింది. కీలకమైన హెచ్‌టీఆర్ బైపాస్ చేయడంతో అమ్మోనియా పైప్‌లైన్‌లపై ఒత్తిడి పెరుగుతుంది. హెచ్‌టీఆర్ పని చేసిన సమయంలో అధిక యూరియా ఉత్పత్తికి లోడ్‌ను 110శాతం వరకు కూడా పెంచిన సందర్భాలున్నాయి.

కానీ హెచ్‌టీ ఆర్‌ను బైపాస్ చేసిన తరువాత లోడ్ సాధ్యమైనంత వరకు తగ్గించాలి. ఈ హెచ్చు తగ్గుల తేడాలతోనే అమ్మోనియా పైప్‌లైన్లలో క్రాక్‌లు ఏర్పడి లీకవుతున్నాయి. ప్లాంట్‌లోని యంత్రాలు సాంకేతిక వైఫల్యాలతో ఉత్పత్తి నిలిచిపోతుంది. యంత్ర సామగ్రిని మరమ్మతు కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఇక్కడ మరమ్మతు పనులను ఎల్అండ్‌టీ సిబ్బంది చేస్తున్నారు.

రైతాంగానికే గోస...

ఆర్ఎఫ్‌సీఎల్ ఆగస్టు మాసంలో 65వేల టన్నుల రాష్ట్రానికి యూరియా ఇవ్వాల్సి ఉంది. ఆగస్టు 4 నుంచి 14వ తేది వరకు 20 వేల టన్నులు వచ్చింది. వర్షాకాల సీజన్‌లో యూరియా వాడకంలో ఆగస్టు మాసం కీలకం. ఆగస్టు 14న షట్‌డౌన్ కావడంతో ఉత్పత్తి, సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. దీని ప్రభావం ఢిల్లీని తాకి పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం వరకు సమస్య వెళ్లింది.

మెగా ఆపరేషన్ పాలసీలో ఇన్సూరెన్స్..

ఆర్ఎఫ్‌సీఎల్‌లో యంత్రాల వైఫల్యంతో ఉత్పత్తికి నష్టం జరిగితే మెగా ఆపరేషన్ పాలసీలో ఇన్సూరెన్స్ లభించనున్నది. రూ.6000కోట్లతో నిర్మించిన ఈ పరిశ్రమ యేటా రూ.6000కోట్ల టర్నోవర్‌తో వ్యాపారం చేస్తుంది. 1284ఎకరాల భూములతోపాటు ఆస్తులు ఉన్నాయి. యాజమాన్యం రూ.2500కోట్లు యంత్రాలపై ఇన్సూరెన్స్ చేసినట్టు తెలుస్తుంది. ప్రభుత్వరంగ ఇన్సూరెన్స్ సంస్థ మెగా ఆపరేషన్ పాలసీలో ఇన్సూరెన్స్ ఉన్నది. ఆపరేషన్ వైఫల్యాలతో ఉత్పత్తి నష్టం జరిగితే ఇన్సూరెన్స్ లభించనున్నది. గతంలో కూడా ఆర్ఎఫ్‌సీఎల్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేసింది. రోజుకు సుమారు రూ.1కోటికి పైగా ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంది. జూలై షట్‌డౌన్‌లో 18 రోజులు, ఆగస్టు షట్‌డౌన్‌లో 16రోజులకు పైగా ఉత్పత్తి నిలిచిపోయింది. సుమారు రూ.35 నుంచి రూ.50కోట్లు ఇన్సూరెన్స్ క్లైమ్ అయ్యే అవకాశం ఉంది. దీనికి తోడు గ్యాస్ చార్జిల భారం కూడా తప్పనున్నది. సంస్థకు రూ.150కోట్ల ఉత్పత్తి నష్టం జరిగినా గ్యాస్ చార్జిలు, ఇన్సూరెన్స్‌లతో పెద్దగా నష్ట ప్రభావం ఉండదు.



రాజన్న ఆలయంలో ఈవో ఆకస్మిక తనిఖీలు

క్షేత్రస్థాయిలో పలు విభాగాల్లో రికార్డుల పరిశీలన


లడ్డూ తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈవో రమాదేవి

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈవో రమాదేవి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం తనిఖీల్లో భాగంగా సెంట్రల్ గోదాం, లడ్డు ప్రసాద కౌంటర్, ప్రధాన బుకింగ్ కౌంటర్, కళ్యాణకట్ట, నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కళ్యాణం, చండీహోమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించే ప్రదేశాలను, గోదాంలోని రికార్డులు, వస్తువులను పరిశీలించారు.

పంటకోత ప్రయోగాల డిజిటల్ యాప్‌పై శిక్షణ

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పంటకోత ప్రయోగాల డిజిటల్ యాప్‌పై నగరంలోని గణాంక భవన్‌లో మంగళవారం ఎంపీఎస్‌వోలు, ఏఈవోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం మాట్లాడుతూ ప్రతీ ప్రాథమిక కార్యకర్త అయిన ఎంపీఎస్‌వోలు, ఏఈవోలు వారికి కేటాయించిన గ్రామాల్లో పొరపాట్లు లేకుండా పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఇఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీ, స్టాటిస్టికల్ ఆఫీసర్ కిషన్‌రావు, ఏడీఏలు, ఎంపవోలు, డీవైఎస్‌వోలు, ఎంపీఎస్‌వోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

మత్తడి ఎత్తు తగ్గించాలి

సైదాపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మకల్ చెరువు మత్తడి ఎత్తు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ బొమ్మకల్ చెరువు మత్తడి ఎత్తు ఉండడం వల్ల చాలా వరకు రైతుల భూములు చెరువులో మునిగి పోయి రైతులు నష్టపోతున్నారన్నారు. వెంటనే మత్తడి ఎత్తు తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి, మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, రైతులు రమాదేవి, పద్మనాభం, శంకర్, వెంకటరాజం, సుదర్శన్ పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి చెక్ అందజేస్తున్న రాజన్నసిరిసిల్ల కలెక్టర్

మానేరులో గల్లంతైన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం

రూ. 5 లక్షల చెక్కు అందజేసిన కలెక్టర్

గంబీరావుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గంబీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద గల్లంతైన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కును అందజేశారు. మానేరు వద్ద పంపుకాడి నాగయ్య మానేరు వాగు దాటుతుండగా గల్లంతయ్యాడు. అతడి భార్య లక్ష్మికి చెక్కును కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మంగళవారం అందజేశారు. లింగన్నపేట గ్రామానికి చెందిన మణెమ్మకు చెందిన 2 పశువులు, ప్రవీన్‌కు చెందిన ఒక పశువు వరదల్లో గల్లంతు కాగా, రూ.లక్ష, రూ.50వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్ తదితరులు ఉన్నారు.

దర్శనీయం.. దత్తాత్రేయుడి ఆలయం

- చుట్టూ మిడ్ మానేరు జలాలు
- ఎంపీ నిధులతో బోట్ సౌకర్యం
- కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి


మిడ్‌మానేరు నీటి మధ్యలో ఆలయం (ఏరియల్ వ్యూ)


సర్ప రూపంలో వెలసిన దత్తాత్రేయుడు

బోయినపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : చుట్టూ మిడ్ మానేరు జలాలు... మధ్యలో గుట్టపై పచ్చటి చెట్ల మధ్య దత్తాత్రేయస్వామి ఆలయం.. గుట్ట ఒక ద్వీపంలా కనిపిస్తూ కనువిందు చేస్తోంది. బోయినపల్లి మండలం వరదవేల్లి గ్రామ శివారులో ఈ ఆలయం ఉంది. అరుదైన రాహు రూపా(సర్పరూప) శయన జంట సర్పాలతో దాగి ఉండి దత్తాత్రేయుడు గుట్టపై వెలసి నిత్య పూజలు అందుకుంటున్నాడు. అంతేకాకుండా గుట్టపై వెంకటేశ్వర స్వామి ఆలయం ఉన్నది.

కోరిన మొక్కులు తీర్చే స్వామి..

కోరిన మొక్కులు తీర్చే స్వామిగా శ్రీదత్తాత్రేయ స్వామివారిని భక్తులు విశ్వసిస్తారు. ప్రతి ఏటా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తారు. ఏటా దత్త జయంతిని భక్తులు, గ్రామస్థులు వైభవంగా నిర్వహిస్తారు.

ఎంపీ నిధులతో ఆలయానికి బోట్ సౌకర్యం..

మిడ్ మానేరు నిండడంతో గతేడాది ఆలయం చుట్టూ బ్యాక్ వాటర్ చేరింది. దీంతో నిత్య పూజలకు ఇబ్బందులు కావడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ రూ.10.86 లక్షలతో బోట్ సౌకర్యం కల్పించారు.

గురు, ఆది వారాల్లో ప్రత్యేక పూజలు...

రత్నాకర శర్మ ఆలయ ప్రధాన అర్చకుడు



నిత్య పూజలతో పాటు ప్రతి పౌర్ణమి, గురు, ఆది వారాల్లో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. ఆయా రోజుల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తాం.



రాజన్న ఆలయ మొదటి దశ అభివృద్ధి పనులు ప్రారంభం

కళాభవనం కూల్చివేత

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులకు రూ.76 కోట్లు, అన్నదాన సత్రం నిర్మాణ పనులకు రూ.33 కోట్ల నిధులు మంజూరైన విషయం తెలిసిందే. అయితే అభివృద్ధి పనులను వేగవంతం చేసి సమ్మక్క-సారక్క జాతరకు వచ్చే భక్తులకు ఆలయాన్ని పునఃప్రారంభించి స్వామివారి దర్శనం కలిగేలా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా, ఈవో రమాదేవీలు చూస్తున్నారు.

అందులో భాగంగా రాజన్న ఆలయంలో పనులను మంగళవారం కూల్చివేతలతో ప్రారంభించారు. రాజన్న ఆలయం ముందు భాగంలో ఈశాన్యం వైపు 1992 సంవత్సరంలో సుమారు రూ.76 లక్షలతో నిర్మించిన కళాభవన్‌ను కూల్చివేశారు. అంతే కాకుండా కల్యాణకట్ట వద్దగల క్యూలైన్‌లను సైతం తొలగించి అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. 33 యేళ్లుగా సేవలందించిన కళాభవన్ కూల్చివేయడంతో భక్తులకు అందించే సేవలైన శివకళ్యాణం, చండీహోమం, సత్యనారాయణ స్వామి వ్రతం వంటి పూజలను రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌లోకి మార్చి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో రమాదేవి చర్యలు తీసుకున్నారు.


కళాభవన్‌ను నుంచి కూల్చివేత పనులు


33 యేళ్లుగా సేవలు అందించిన కళాభవన్

బద్ది పోచమ్మ ఆలయంలో కొనసాగుతున్న పనులు..

రాజన్న ఆలయ మొదటి దశ అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీభీమేశ్వర ఆలయంలో భక్తులకు దైవ దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్‌లు, షైడవర్‌లు, అభిషేక పూజలు, సంకల్ప పూజల కోసం షెడ్డుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. భీమేశ్వర ఆలయంలో పనులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన వెంటనే రాజన్న ప్రధాన ఆలయంలో దర్శనాలను నిలిపివేసి బీమేశ్వర ఆలయంలో దర్శనాల ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్ భీమేశ్వర ఆలయంలో వేగవంతంగా నిర్వహిస్తున్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు


సిరిసిల్లలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఎల్లారెడ్డిపేటలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఇల్లంతకుంటలో కమిషన్ నివేదిక ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వర్యం ప్రాజెక్టు కమిషన్‌పై విచారణ కోరుతూ సీబీఐకి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాధర్నాను చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు రోడ్డుపై బైఠాయించి నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీన్, నాయకుడు చీటి నర్సింగరావు, ఎండీ సత్తార్, బత్తుల వనజ, దార్నం లక్ష్మీనారాయణ, అడగట్ల మురళి, బుర్ర రాజు, ఆకునూరి శంకరయ్య, వెంగళ శ్రీనివాస్, సుంకపాక మనోజ్, సబ్బని హరీష్, దార్ల సందీప్, అన్నారపు శ్రీనివాస్, కల్లూరి రాజు, గెంట్యాల శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, కల్లూరి మధు, అడిచెర్ల సాయి, శ్రీనివాస్‌రావు, గడ్డం భాస్కర్, అక్రమ్, గుండ్లపెల్లి శ్రీనివాస్, చంద్రయ్య, చాంద్‌పాషా, పాటి కుమార్‌రాజు, కత్తెర వరుణ్, రాపెల్లి ప్రవీన్ పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్లు కృష్ణహరి, మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, నాయకులు రాజిరెడ్డి, సుభాష్, రమేశ్, నర్సింహారెడ్డి, సందీప్, వెంకట్‌రెడ్డి, సురేశ్‌నాయక్, చాంద్‌పాషా, రఫీ, శ్రీరాంనాయక్, రాజు, మురళీమోహన్, సీత్యానాయక్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

● చందుర్తి : మండల కేంద్రంలో మంగళవారం ధర్నా, రాస్తారోకోతో పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, నాయకులు మరాటి మల్లిక్, ఏనుగుల శ్రీనివాస్, భైరగోని రమేష్, కుసుంబ జనార్దన్, డప్పుల అశోక్, దుమ్మ అంజయ్య, ఎండి ఇస్మైల్, బత్తుల కమలాకర్, లక్ష్మీనారాయణ, మల్లయ్య, ప్రసాద్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, గబ్బర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు పీసీ ఘోష్ కమిటీ నివేదిక ప్రతులను దహనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. జడ్పీమాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, నాయకులు కేవీఎన్‌రెడ్డి, ఉడుతల వెంకన్న, గొడిశెల జితేందర్‌గౌడ్, గుండ ముత్తయ్య, బిల్లవేని పర్శరాం, కముటం రాములు, ఆరె కొమురయ్య, సాదుల్, సావనపెల్లి అనీల్‌కుమార్, ర్యాగటి రమేష్, బొల్లం వెంకటేశం, చందన్, సంతోష్‌రెడ్డి, రఘు, బాలకిషన్, కొట్టె వెంకన్న, గుంటి మధు, బాలరాజు, కుడుముల నాగరాజు, దమ్మని మధు, దయ్యాల మహేష్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, సమీర్‌లతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలో మానేరు వంతెనపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, బండి దేవదాస్, నాయకులు మాట్ల మధు, పడిగెల మానస రాజు,


తంగళ్లపల్లిలో మానేరు వంతెనపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోడి అంతయ్య, వలకొండ వేణుగోపాల్‌రావు, కోడూరి భాస్కర్‌గౌడ్, సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, జక్కుల నాగరాజు, మీరాల భాస్కర్ యాదవ్, ఎగుమామిడి వెంకటరమణరెడ్డి, గనప శివ జ్యోతి, కోడం సంధ్యరాణి, గనప మదన్‌రెడ్డి, బండి జగన్, అబ్బాడి అనిల్‌రెడ్డి, బండి దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట : గంభీరావుపేటలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బాడ్జీలు ముఖానికి కట్టుకుని ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్‌డైరెక్టర్ నారాయణరావు, సింగిల్ విండో చైర్మన్ భూపతి సురెందర్, వెంకటి, దయాకర్‌రావు, గంద్యాడపు రాజు, లింగమ్‌యాదవ్, చేరాల వెంకటిస్వామి, వహిద్, శేఖర్‌గౌడ్, మల్లేశం, నాగరాజు, కమలాకర్, వేణు, బిక్షపతి, మీనయ్య, బండ రయేష్, ఆనందం తదితరులు ఉన్నారు.

● ముస్తాబాద్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రాన్ని అందించారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, మాజీ ఏఎంసీ చైర్మన్ యది మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహరెడ్డి, సంతోష్‌రావు, మెంగని స్వర్న, కుర్ర సావిత్రి, గాండ్ల సుమతి, నవీన, చెవుల మల్లేశ్, శరయ్య, బాలయ్య యాదవ్, మెంగని మనోహర్, శీలం స్వామి, తాళ్ల రాజు, ప్రశాంత్, గుణ, మిరుదొడ్డి యాదగిరి, కోడె శ్రీనివాస్, పాల్గొన్నారు.

● కోనరావుపేట : మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సిరిసిల్ల సెస్‌వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ప్రతాప రెడ్డి, రమణారెడ్డి, అనిల్, నాగరాజు, శంకర్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తంటాలు



గంభీరావుపేటలో ఫిట్స్‌తో సొమ్మసిల్లిన రైతు, ఇల్లంతకుంటలో విక్రయకేంద్రం ఎదుట బారులు తీరిన రైతులు



ముస్తాబాద్‌లో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు


కోరెంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

గంభీరావుపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద మంగళవారం యూరియా కోసం క్యూ కట్టిన ఓ రైతు ఫిట్స్‌తో సొమ్మసిల్లిపోయాడు. సింగిల్‌విండో వద్ద యూరియా కోసం మంగళవారం వేకువ జామున్నే రైతులు క్యూ కట్టారు. మండల కేంద్రానికి చెందిన పెండల మల్లయ్య అనే రైతు క్యూ లైన్‌లో గంటల తరబడి నిల్చుండటంతో ఫిట్స్‌వచ్చి కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న రైతులు ప్రథమ చికిత్స చేయించి, మల్లయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లారు.

● ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని ఎరువుల విక్రయకేంద్రాల ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. ప్యాక్స్, మహిళా సంఘాల ఆధ్వర్యంలోని విక్రయకేంద్రాలకు యూరియా రాగా రైతులకు టోకెన్లు ఇచ్చారు. మంగళవారం తెల్లవారక ముందే రైతులు, మహిళలు వచ్చి విక్రయకేంద్రం వద్ద నిరీక్షించారు. టోకెన్లు ఎక్కువగా ఇవ్వడం, యూరియా బస్తాలు తక్కువగా ఉండటంతో రైతులు వరుసలో నిలబడటానికి పోటీపడ్డారు. పోలీసులు రైతులకు నచ్చజెప్పి వరుసలో ఉంచారు. ప్యాక్స్ కేంద్రం వద్దసైతం ఇదే పరిస్థితి కనపించింది.

● బోయినపల్లి : మండలంలోని కోరెంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాశారు. సొసైటీకి యూరియా రావడంతో రైతులు బారులు తీరారు. సరిపడా యూరియా సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

● ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్, కోరుట్లపేట గ్రామాల్లోని దుకాణాల వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. తోపులాట చోటు చేసుకుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. చివర రైతులకు యూరియా లభించకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

● తంగళ్లపల్లి : మండలంలోని పద్మనగర్‌లో ఫర్టిలైజర్ షాప్ వద్ద యూరియా కోసం బారులు తీరారు. సరిపోయేంత యూరియా లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. పోలీసులు వెళ్లి సర్దిచెప్పారు. మండేపల్లి ప్యాక్స్ గోదం వద్ద రాత్రిపూట యూరియా కోసం బారులు తీరారు. సరిపడా యూరియా బ్యాగులు లేక ఇబ్బందులు పడ్డారు. పద్మనగర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, నాయకులు రైతులకు మద్దతు ప్రకటించారు.

● ముస్తాబాద్ : మండల కేంద్రంలోని రాజీవ్ కూడలిలో సీపీఐ నాయకులు మంగళవారం యూరియా కోసం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు, మంత్రి చంద్రన్న, మిద్దె నర్సన్న, అనమేని భూదన్న, నీరెడ్డి బాలన్న, చీకోటి రాజు, గీస దేవయ్య, కుర్ర మహేశ్, రజాక్, కరీం, రాగం రాజు, అనవేని పర్శరాములు, శ్రీనివాస్, పాక నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి : మండల కేంద్రంలో కోరుట్ల వేములవాడ ప్రధాన కార్యదర్శి యూరియా కోసం బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, దయ్యాల కమలాకర్, మహేష్, మంచె రాజేశం, కంటె రెడ్డి, ఆకుల భూమక్క, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేష్, కొడగంటి శ్యామ్, తలారి నర్సయ్య, గెంటె ప్రశాంత్, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం వైఎస్ఆర్ వర్ధంతి


సిరిసిల్లలో నివాళులర్పిస్తున్న నాయకులు


వేములవాడలో నివాళులర్పిస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు


బోయినపల్లిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయం సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, ఉపాధ్యక్షుడు బొప్ప దేవయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మార్కెట్ కమిటి డైరెక్టర్ దుబాల వెంకటేశం, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు రాగుల జగన్, వెంగళ లక్ష్మీనర్సయ్య, కుడికాల రవికుమార్, నాయకులు భీమారపు శ్రీనివాస్, రాగుల రాములు, ఎర్రం మల్లయ్య, గుండ్లపెల్లి గౌతమ్, చిటికెన సత్తయ్య, కల్లూరి చందన పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి సేవలు ఎప్పటికి ఎవరు మరవలేరని గుర్తు చేశారు. సంద్రగిరి శ్రీనివాస్, కనికరపు రాకేష్, చిలుక రమేష్, సాగరం వెంకటస్వామి, చిలువేరి శ్రీనివాస్, నాగుల విష్ణుప్రసాద్, కూరగయాల కొమురయ్య, అంబటి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

● వేములవాడ రూరల్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. నూకలమర్రిలో మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు, నాయకులు బొడ్డురాములుశంకరవ్వ, పిట్టల వెంకటేశం, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, కోఆర్డినేటర్ సామల్ల రజినీకాంత్, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

● బోయినపల్లి : మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌వ వర్ధంతి కార్యమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూన రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, నాగుల వంశీ, కౌడ గాని వెంకటేష్,సంభ లక్ష్మరాజం, ఏనుగుల కనకయ్య, నల్లమోహన్, బోయిని పరుశరాములు, ఏనుగుల అనిల్ ఏనుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

● చందుర్తి : మండలకేంద్రంలో వైఎస్ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఏఎంసీ వైస్‌చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, నాయకులు గొట్టె ప్రభాకర్,పులి సత్తయ్య, ముస్కు ముకుందరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, బాలకృష్ణ, ఈసరి శ్రీనివాస్, ప్రసాద్, లింగంపల్లి బాబు, మల్లేశం పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గౌస్, రాజేందర్, తిరుపతిరెడ్డి, బుచ్చాగౌడ్, రవీందర్, బాల్‌రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్‌కుమార్, నాయకులు నేరెళ్ల నర్సింగంగౌడ్, మచ్చ శ్రీనివాస్, మునిగెల రాజు, సుద్దాల శ్రీనివాస్, జుపెల్లి రాజేశ్వరావు, చెన్నమనేని ప్రశాంత్, తిరుపతిరెడ్డి, జలేందర్‌రెడ్డి, సుద్దాల కరుణకర్, ఆసాని సత్యనారయణరెడ్డి పాల్గొన్నారు.


కోనరావుపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

● గంభీరావుపేట : మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, ఏఎంసీ డైరెక్టర్లు ప్రభాకర్, రాజనర్సు, అజాం, సోషల్ మీడియా ఇన్‌చార్జీ గౌరిశంకర్, నాయకులు లచ్చయ్య, లక్ష్మీనారాయణ, రాజుగౌడ్, ఎలుక రాజు, అక్కపల్లి బాలయ్య, రాజశేఖర్, ప్రవీన్ ఉన్నారు.

● ఇల్లంతకుంట : మండలకేంద్రంలో మంగళవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, ఏఎమ్‌సీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, నాయకులు ఆనందరెడ్డి, ఒగ్గు రమేష్, సంజీవ్, రామస్వామి, మామిడి రాజు, ఎర్రోజు సంతోష్‌కుమార్, స్వామి, రాజెల్లయ్య, దయ్యాల రామకృష్ణ, హరీష్, నవీన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, నాయకులు దీటి నర్సింలు, రమణారెడ్డి, మిరుదొడ్డి భాను, అనిల్, శీల ప్రశాంత్, మిరియాల్‌కార్ శ్రీనివాస్, సిద్దారెడ్డి, జగ్గ నరేశ్, తలారి నర్సింలు, మున్నా, మామిండ్ల అంజనేయులు, యాగండ్ల మల్లేశ్, ఆగుళ్ల రాజేశం, ఎద్దండి మహేందర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి :మండల కేంద్రంలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, సామ మోహన్‌రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగనరసయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, పల్లి గంగాధర్, తర్రె లింగం, మడిశెట్టి అభిలాష్, ఇప్ప మహేష్, దయ్యాల శ్రీనివాస్, సూర యాదయ్య, ఎర్రం రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

● కోనరావుపేట : మండల కేంద్రంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, చందనగిరి గోపాల్, అబ్దుల్ రషీద్, డి చారి, కే బాల్‌రెడ్డి, వెంగలి వెంకన్న, సదానందం, భూమేష్, చిద్రవేణి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ 'పల్లెబాట'

(5వ పేజీ తరువాయి)

ఇల్లంతకుంటలో 24,000ఎకరాలు, ముస్తాబాద్‌లో 23,000 ఎకరాలు, సిరిసిల్లలో 4,800 ఎకరాలు, తంగళ్లపల్లిలో 20,100 ఎకరాలు, వీర్నపల్లిలో 8,000 ఎకరాలు, ఎల్లారెడ్డిపేటలో 17,500 ఎకరాలు, బోయినపల్లిలో 12,600 ఎకరాలు, చందుర్తి లో 15,100 ఎకరాలు, కోనరావుపేట 18,300ఎకరాలు, రుద్రం గిలో 5,910 ఎకరాలు, వేములవాడలో 5,200 ఎకరాలు, వేములవాడ రూరల్‌లో 11,300 ఎకరాల్లో వరిసాగు జరి గింది. పత్తి సాగు జిల్లాలో 46,385 ఎకరాల్లో విత్తనాలు వేసుకున్నారు. ఇందులో గంభీరావుపేటలో 85ఎకరాలు, ఇల్లంతకుంటలో 12,000 ఎకరాలు, ముస్తాబాద్‌లో 530 ఎక రాలు, సిరిసిల్లలో 800 ఎకరాలు, తంగళ్లపల్లిలో 870 ఎక రాలు, వీర్నపల్లిలో 300 ఎకరాలు, ఎల్లారెడ్డిపేటలో 3,600 ఎకరాలు, బోయినపల్లిలో 6,400ఎకరాలు, చందుర్తిలో 6,200 ఎకరాలు, కోనరావుపేట 4,800 ఎకరాలు, రుద్రంగిలో 2,200 ఎకరాలు, వేములవాడలో 4,800 ఎకరాలు, వేములవాడ రూరల్‌లో 3,800 ఎకరాల్లో విత్తనాలు వేసుకున్నారు. వీటికి సంబంధించిన క్రాప్ బుకింగ్ చేసున్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నారాయణపూర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విన్‌క్రాప్ సంస్థ ప్రతినిధులు రాంబాబు, సుదర్శన్‌రెడ్డిలు రూ.30 వేల విలువైన టీ షర్ట్‌ను మంగళవారం పంపిణీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మనోహరచారి, పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్, సేవా సంస్థ సభ్యులు దేవిరెడ్డి, సుదర్శన్, బాల్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నగదు, బియ్యం అందజేత

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తండ్రికొడుకులు గూడు, ఖలీంలు వారం రోజుల్లో అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబానికి స్థానిక బాల్య మిత్ర ఫౌండేషన్ సభ్యులు రూ.5 వేలు, బియ్యం, నిత్యావసర సరుకులను మంగళవారం అందజేశారు. లక్ష్మారెడ్డి, వేణురెడ్డి, ఎల్లారెడ్డి, బాలకిషన్, మోహన్, రవీందర్‌రెడ్డి, భూపతి, శ్రీనివాస్‌రెడ్డి, హైమద్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరా చేయాలి

ఇల్లంతకుంట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయకపోతే ప్రభుత్వం పతనం చెందుతుందని జడ్పీమాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎరువుల విక్రయకేంద్రాల వద్ద మంగళవారం ఉన్న రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కేవీఎన్‌రెడ్డి, ఉడుతల వెంకన్న, జితేందర్‌గౌడ్, ముత్తయ్య, బిల్లవేని పర్శరాం, కముటం రాములు, సాదుల్, వెంకటేశం, సావనపెల్లి అనీల్, రాగటి రమేష్, రఘు, చందన్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేపాకుసారం తయారీపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కందికట్కూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావుపూలై వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం వేపాకు సారం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు నాగశృతి, హజ్రా, స్నేహిత, సంతోషి, ఆకాంక్ష, శరణ్య, సాయిప్రియలతో పాటు రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిబ్బంది మండల పరిషత్ కార్యలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో లక్ష్మినారాయణకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాజు, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : వేతనాలను చెల్లించాలని మండల పరిషత్ కార్యలయం ఎదుట పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ఆందోళన చేశారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు సుధాకర్, బాలెల్లం, నర్సింలు, కార్మికులు తదితరలు పాల్గొన్నారు.

● వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట) : వీర్నపల్లి మండలం పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలోని కార్మికులు మంగళవారం ఎంపీడీవో బీరయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాజయ్య, శ్రీనివాస్, రాజు, నర్సయ్య, రమశ్, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, ఉపాధ్యాక్షులుగా విష్ణు ప్రసాద్, స్వరూపరాణి, కోశాధికారిగా సురేష్, కార్యదర్శులుగా మండికంటి మల్లేశం, నరేష్, సోమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అర్రోజు సంధ్య, జిల్లా కార్యదర్శులుగా తిరుపతి, నర్సింగోజు బాస్కర్‌లను ఎన్నుకున్నారు.

ఈజీఎస్ పనుల పరిశీలన..

తంగళ్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహత్మాగాంధీ ఉపాధి పథకంలో భాగంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణాన్ని ఎంపీడీవో లక్ష్మీనారయణ పరిశీలించారు. అలాగే ఫీడర్ చానల్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈజీఎస్ జేఈ రాజనర్సు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


చిన్నారుల నైపుణ్యాలను పరిశీలిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం అన్నారు. మండలంలోని హన్మాజిపేట, మల్లారం, జయవరం, లింగంపల్లి, బొల్లారం గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం, భోజన నాణ్యతను పరిశీలించారు. కేంద్రాలలోని చిన్నారుల నైపుణ్యాభివృద్ధిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట అంగన్‌వాడీ టీచర్లు సిబ్బంది ఉన్నారు.

దృష్టి మళ్లించేందుకే ఆందోళనలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కాళేశ్వరం జలాశయంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేయడం సిగ్గుచేటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్మును దోచుకున్న వారిపై చర్యలు తీసుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణను కోరితే నిరసనలు చేపట్టడం సరికాదని అన్నారు. నాయకులు లక్ష్మారెడ్డి, గౌస్, రాంరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బుచ్చాగౌడ్, బాల్‌రెడ్డి, నాగరాజు, రవీందర్, శంకర్ ఉన్నారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం..

ఇల్లంతకుంట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని గాలిపెల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం పాఠశాలస్థాయి క్రీడలను ప్రారంభించారు. హెచ్‌ఎం మేకల పావణి, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ సంపత్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సానబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అమ్మ పేరిట ఓ మొక్క అనే కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.